బేగంపేట్ : హనుమాన్ ఆలయంలో సీతారాముల కల్యాణంలో భాగంగా తాళిబొట్టు చూపుతున్న వేదపండితులు

సీతాఫల్‌మండి ఉప్పలమ్మ ఆలయంలో జరిగిన సీతారాముల కల్యాణంలో పాల్గొన్న బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్, భక్తులు

బేగంపేట్ : సీతారామ కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

కంసారి బజార్‌లోని రామాలయంలో పూజల్లో పాల్గొన్న కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, మాజీ సభ్యులు

కమనీయం.. సీతారాముల కల్యాణం

- సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో శ్రీరామ నవమి వేడుకలు
- పూజల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రముఖులు, భక్తులు

సికింద్రాబాద్, ఏప్రిల్ 17: సికింద్రాబాద్ పరిధిలో శ్రీరామనవమి వేడుకలు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఇండ్లల్లో, పలు ఆలయాల్లో రాములోరి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. సీతాఫల్‌మండి, అడ్డగుట్ట, తార్నాక, మెట్టుగూడ, బౌద్ధనగర్ డివిజన్లలోని ఆలయాలు శ్రీరామ నామ స్మరణతో మారుమోగాయి. నామాల గుండు వీరాంజనేయస్వామి, సాయిబాబా ఆంజనేయస్వామి ఆలయాలతోపాటు సీతారాంనగర్ రామాలయంలో రాత్రి సీతారాముల పెండ్లి అట్టహాసంగా జరిగింది. నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం అన్నదానాలు నిర్వహించారు.

- ఇందిరానగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. పలు ఆలయాల్లో అన్నదానం చేశారు. పలుచోట్ల యువకులు సీతారాముల శోభయాత్ర నిర్వహించారు.

పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్..

ఉప్పలమ్మ సమేత విజయదుర్గా ఆలయంలో బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి తీగుల్ల పద్మారావుగౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ డివిజన్ పరిధిలోని పలు ఆలయాలతో పాటు నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని పూజలు జరిపారు. వాడవాడలా శ్రీరాముడి భక్తిపాటలు మారుమోగాయి.

ఓయూ పరిధిలో...

ఉస్మానియా యూనివర్సిటీ: సీతారాముల కల్యాణం తార్నాక, బౌద్ధనగర్ డివిజన్లలో వాడవాడలా కనులపండువగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్లు హాజరయ్యారు. తార్నాక డివిజన్‌లోని హనుమాన్‌నగర్, లాలాపేట, కింతీకాలనీ, శ్రీపురి కాలనీల్లో సీతారాముల కల్యాణ వేడుకలకు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మోతె శోభన్‌రెడ్డి హాజరయ్యారు. బౌద్ధనగర్ డివిజన్‌లోని వివిధ ఆలయాలలో సీతారామ కల్యాణానికి కార్పొరేటర్ కంది శైలజ, మాజీ కార్పొరేటర్ కంది నారాయణ హాజరయ్యారు.

పద్మారావునగర్‌లోని పోల్‌బాల్ హనుమాన్ ఆలయంలో సీతారాముల కల్యాణానికి హాజరైన ఎమ్మెల్యే తలసాని, కార్పొరేటర్ హేమలత

కంటోన్మెంట్ పరిధిలో...

కంటోన్మెంట్ : రాములోరి కల్యాణ వేడుకలు కంటోన్మెంట్‌వ్యాప్తంగా బుధవారం వైభవంగా జరిగాయి. న్యూబోయిన్‌పల్లి కంసారి బజార్, చిన్నతోకట్ట రామాలయ ప్రాంగణంలో జరిగిన సీతారాముల కల్యాణోత్సవాల్లో కంటోన్మెంట్ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డితోపాటు బోర్డు మాజీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బాలంరాయిలో జరిగిన కల్యాణోత్సంలో కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేశ్ పూజలు చేశారు.

సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని

బేగంపేట్ : బేగంపేట్‌లోని ఎస్‌పీ రోడ్డు, బేగంపేట్‌లోని కేసరి హనుమాన్ దేవాలయంలో జరిగిన సీతారామ కల్యాణ వేడుకల్లో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు. రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని పీజీ రోడ్డు, కృష్ణనగర్, జీరా కాలనీలోని రామభజన్ భవన్ ప్రాంతాల్లోనూ శ్రీరామడి కల్యాణం నిర్వహించారు.

బొల్లారం పరిధిలో..

బొల్లారం : కంటోన్మెంట్ నియోజకవర్గం బొల్లారం,తిరుమలగిరిలోని పలు దేవాలయాల్లో బుధవారం శ్రీరామ నవమి వేడుకలు వైభవంగా జరిగాయి. బొల్లారం కుటీయా, హనుమాన్, సాయిబాబా ఆలయాల్లో జరిగిన కల్యాణ వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నిర్వాహకులు అన్నదానం చేశారు.

బన్సీలాల్‌పేట్ పరిధిలో..

బన్సీలాల్‌పేట్: ముషీరాబాద్ చౌరస్తాలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం జరిగిన సీతారాముల కల్యాణం కనుల పండువగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, కార్పొరేటర్ కే.హేమలత లక్ష్మీపతి, బీఆర్ఎస్ ఇన్‌చార్జి జీ.పవన్‌కుమార్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, దేవాదాయశాఖ ఈఓ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ బి.శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ రెండో వార్డు అర్జున్‌నగర్‌లో సీతారాముల శోభాయాత్రలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, తదితరులు

- బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని రామాలయాలు, హనుమాన్ ఆలయాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. న్యూబోయిగూడలోని ఐడీహెచ్ కాలనీలో సిద్ధి వినాయక చాంపియన్స్ క్రికెట్ క్లబ్ వెంకటేశ్ ఆధ్వర్యంలో, గొల్లకొమరయ్య కాలనీలో నల్లపోచమ్మ, అరుణ్‌జ్యోతి కాలనీలో వీరాంజనేయ స్వామి ఆలయం, భోలక్‌పూర్‌లోని ఆంజనేయస్వామి, పద్మారావునగర్‌లోని పోల్‌బాల్ హనుమాన్ దేవాలయంలో సీతారామ కల్యాణం, పల్లకీ సేవ నిర్వహించారు.

అడ్డగుట్ట పరిధిలో...

అడ్డగుట్ట : శ్రీరామనవమి వేడుకలు అడ్డగుట్ట, మెట్టుగూడ ప్రాంతాల్లో కన్నులపండువగా జరిగాయి. బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంటు అభ్యర్థి పద్మారావు, అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీశ్రీనివాస్ తుకారాం గేట్‌లోని పహాడిహనుమాన్ ఆలయం, ఆజాద్‌చంద్రశేఖర్‌నగర్‌లో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. నార్త్ లాలాగూడలోని ధ్యాసాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మధుసూధనాచార్యులు, కమిటీ సభ్యులు పాలకూర శ్రీనివాస్ గౌడ్, తిరుమలేశ్, సాయికుమార్, కిశోర్, మనోజ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

లాలాపేటలో పూజలు నిర్వహిస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి

కంటోన్మెంట్: విల్లు ఎక్కుపెట్టిన బాలుడిని ఎత్తుకున్న రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్

సికింద్రాబాద్: శ్రీనివాసనగర్‌లో జరిగిన రాములోరి పెండ్లి వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్ హేమ, తదితరులు

కంటోన్మెంట్‌లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్, తదితరులు

సనత్‌నగర్‌లోని శ్రీరామదాస ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రామనవమి వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు మర్రి శశిధర్‌రెడ్డి, నర్సింగ్‌రావు, తదితరులు – అమీర్‌పేట్

బోయిన్‌పల్లి సాయిబాబా ఆలయంలో సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీహెచ్ భద్రారెడ్డి, ప్రీతిరెడ్డి దంపతులు



అడ్డగుట్ట : నార్త్ లాలాగూడ ధ్యాసాంజనేయ స్వామి ఆలయంలో..

కనులపండువగా శ్రీరామనవమి వేడుకలు

సనత్‌నగర్ హనుమాన్ ఆలయంలో జరిగిన సీతారాముల కల్యాణంలో పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ – అమీర్‌పేట

కంటోన్మెంట్ నియోజకవర్గం వాల్మీకీనగర్ బస్తీ రామాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేశ్, బస్తీ వాసులు – మారేడ్‌పల్లి

బొల్లారం డౌటన్ బజార్ హనుమాన్ ఆలయంలో కల్యాణ వేడుకల్లో పాల్గొన్న ఈఓ మహేందర్‌రెడ్డి, నరసింహన్, అర్వింద్, తదితరులు



బోయిగూడలో కల్యాణానికి సీతారాముల విగ్రహాలను తీసుకొస్తున్న భక్తులు



మహేంద్రాహిల్స్ రవి కాలనీలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న అల్టీసీ మాజీ చైర్మన్ కొత్త సంజీవరెడ్డి, నాయకులు – మారేడుపల్లి

కారులో తరలిస్తున్న నగదు స్వాధీనం

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 17 : కారులో తరలిస్తున్న రూ.5,35000 ల నగదును శంషాబాద్ రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పాలమాకుల గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్‌పోస్టులో ఎస్ఐ భాస్కర్‌రావు, ఏఎస్ఐ రాజేశ్వర్‌రావులు బుధవారం ఉదయం 6.55 నిమిషాల సమయంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా హైదరాబాద్ నుంచి షాద్‌నగర్ వైపు వెళ్తున్న కారు(టీఎస్06 ఎప్ఎఫ్ 7128)లో రంజిత్‌గౌడ్ అనే వ్యక్తి రూ.5,35000 నగదును తరలిస్తుండగా పట్టుకున్నారు. ఈ డబ్బులకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు. నగదుతో పాటు రంజిత్‌గౌడ్‌ను ఆదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు బీఆర్ఎస్ బూత్ స్థాయి సమావేశం

జూబ్లీహిల్స్,ఏప్రిల్17: సుఫ్‌గూడ చెక్‌పోస్ట్ మహమూద్ ఫంక్షన్ హాల్‌లో గురువారం సాయంత్రం బీఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి సమావేశం నిర్వహించనున్నారు.జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు.

ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ
- సింగిల్ విండ్ సిస్టమ్ ద్వారా ఆన్‌లైన్‌లో ప్రచార అనుమతులు
- విలేకరుల సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బోర్డు సీఈఓ మధుకర్ నాయక్

కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బోర్డు సీఈఓ మధుకర్ నాయక్.

కంటోన్మెంట్, ఏప్రిల్ 17 : పార్లమెంట్ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక నిర్వహణకు కంటోన్మెంట్ అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నదని మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బోర్డు సీఈఓ మధుకర్‌నాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నేటి నుంచి కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. 26న నామినేషన్ల పరిశీలన, 29న ఉప సంహరణ తర్వాత మే 13న పోలింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటుగా నలుగురిని మాత్రమే కార్యాలయంలోకి అనుమతి ఇస్తామని, ప్రతి ఒక్క అభ్యర్థి ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు లోబడి నామినేషన్లు దాఖలు చేయాలని సూచించారు.

మొత్తం ఓటర్లు 2,51,425 మంది..

కంటోన్మెంట్ నియోజకవర్గంలో మొత్తం 2,51,425 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 1,25,735 మంది పురుషులు, 1,25,627 మంది మహిళా ఓటర్లు ఉన్నారని చెప్పారు. 55 మంది సర్వీస్ ఓటర్లతో పాటు ఎనిమిది మంది థర్డ్ జెండర్‌లు ఉన్నారన్నారు. 85ఏళ్ల వయసు పైబడిన వారు సుమారు 2,400 మంది, 1,246 మంది పీడబ్ల్యూడీ(పర్సన్ విత్ డిజబిలిటీ) ఓటర్లు ఉన్నారని తెలిపారు. మొత్తం 232 పోలింగ్ స్టేషన్లు ఉండగా 113 ప్రాంతాల్లో ఏర్పాట్లు చేస్తున్నామని సీఈఓ మధుకర్‌నాయక్ వెల్లడించారు. వేసవి కావడంతో అన్ని మోడల్ పోలింగ్ కేంద్రాల్లో అసౌకర్యాలు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే ఏఆర్వోలు, పోలింగ్ కేంద్రాలను సందర్శించి, చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.

అందుబాటులోకి 'సువిధ' యాప్..

ఎన్నికల సంఘం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రత్యేకంగా 'సువిధ' యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని సీఈఓ మధుకర్ నాయక్ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు సింగిల్ విండ్ సిస్టమ్ ద్వారా ఆన్‌లైన్‌లో ప్రచార వాహనాలకు, మైకులు, సభలు, సమావేశాలకు అనుమతులు పొందడానికి సువిధ పోర్టల్‌ను వినియోగించుకోవాలన్నారు. 48 గంటల ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తుదారు ఆన్‌లైన్‌లో పొందుపరిచిన పత్రాలను పరిశీలించి అన్ని సక్రమంగా ఉంటేనే అనుమతులిస్తారని చెప్పారు. ఓటర్లను అభ్యర్థులు ప్రలోభాలకు గురిచేస్తే సీ-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల అధికారులకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు, అనుచరగణం అల్లర్లు సృష్టించినా, డబ్బు, మద్యం పంపిణీ చేసినా ఫిర్యాదు చేయవచ్చని, అదేవిధంగా నియోజకవర్గంలో చెక్ పోస్టులు, నిఘా బృందాలను రంగంలోకి దింపినట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఆయా బృందాలు నీడలా అభ్యర్థులను, పార్టీలను వెంటాడనున్నాయని స్పష్టం చేశారు. సమావేశంలో ఏఆర్‌వో దేవేందర్, రమణ, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు నరసింహ

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 17: భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలను ధ్వంసం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎన్నికల్లో గద్దె దింపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈటీ నరసింహ ప్రజలకు పిలుపు నిచ్చారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏఐవైఎఫ్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..లోక్‌సభ ఎన్నికల్లో గెలిచేందుకు బీజేపీ మతోన్మాద ఆటను తీవ్రం చేస్తుందని,మరోసారి అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో అణిచివేయబడిన కులాలకు రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమన్యాయం దక్కకుండా మోదీ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా సమగ్ర యువజన విధానాన్ని అమలు చేసి, అందరికీ విద్య,వైద్య,ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. బీజేపీ చేస్తున్న కుటిల నీచ రాజకీయాలను యువత, ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎన్.శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.సత్య ప్రసాద్, నాయకులు శ్రీమాన్, స్వప్న, మహేశ్, శ్రీను, రాధ, అనిల్ సూర్య, మానస్ కుమార్, లక్ష్మణ్, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 17: కాలనీల్లో పారిశుధ్య సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అదనపు (శానిటేషన్) కమిషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. యూసుఫ్‌గూడ కమలాపురి కాలనీలో అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. కాలనీల్లో సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్, ఏఎంఓహెచ్ డాక్టర్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

బన్సీలాల్‌పేట్: ఐడీహెచ్ కాలనీలో భక్తులకు మంగళసూత్రం చూపుతున్న పురోహితులు



ఉస్మానియా యూనివర్సిటీ: బౌద్ధనగర్‌లో సీతారామ కల్యాణంలో పాల్గొన్న కార్పొరేటర్ కంది శైలజ

బాటసారుల ఆకలి తీర్చడం పుణ్యకార్యం

వృద్ధుడికి భోజనం అందజేస్తున్న ఏసీపీ వెంకటరమణ, నిర్వాహకులు డి.పార్థసారథి

అమీర్‌పేట్, ఏప్రిల్ 17 : మండుటెండల్లో బాటసారుల ఆకలి, దాహార్తిని తీర్చేందుకు ఉచిత అన్నదాన శిబిరాన్ని నిర్వహిస్తూ సేవలందిస్తున్న శ్రీ శ్రీనివాసా సమాజ సేవా ట్రస్ట్ ప్రతినిధులు అభినందనీయులని ఎస్ఆర్‌నగర్ ఏసీపీ వెంకటరమణ తెలిపారు. బీకేగూడ మున్సిపల్ వార్డు కార్యాలయ సమీపంలో ట్రస్ట్ వేదికగా కొనసాగుతున్న మధ్యాహ్న ఉచిత మిత భోజన శిబిరాన్ని ఏసీపీ వెంకటరమణ, ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి, సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డి. పార్థసారథి నేతృత్వంలో వయోధికులంతా కలిసి బాటసారుల ఆకలి తీరుస్తుండటం సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేస్తున్నదని, ఇది పుణ్య కార్యమన్నారు. దాతల సహాయంలో చేపడుతున్న ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

కాగా బుధవారం ఎస్ఆర్‌నగర్ రాయల సేవా సమితికి చెందిన నాగరేఖ, విజయశ్రీ, ఆర్‌సీ కుమార్ దాతలుగా వ్యవహరించారు.